‘పట్ట’నంత నిర్లక్ష్యం!

- సర్టిఫికెట్ల కోసం విద్యార్థుల పడిగాపులు
- ఇంకా స్నాతకోత్సవం నోటిఫికేషన్ ఇవ్వని వర్సిటీ ఉన్నతాధికారులు
- గడువు తీరిన ప్రొవిజనల్ సర్టిఫికెట్లతో ఇబ్బందులు

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూ నుంచి యూజీ, పీజీ కోర్సులు పూర్తిచేసిన విద్యార్థులు తమ డిగ్రీ పట్టాల కోసం గగ్గోలు పెడుతున్నారు. వర్సిటీ పరిధిలో అనుబంధ, అఫిలియేటెడ్ కళాశాలల నుంచి సుమారు లక్ష మంది విద్యార్థులు ప్రతియేటా బీటెక్, ఎంటెక్, ఎంఎస్సీ, ఎంబీఏ కోర్సులు పూర్తి చేస్తున్నారు. ఈ ఏడాది మే/జూన్ నెలల్లో పరీక్షలు పాసైన వారికి మార్కుల జాబితాతో పాటు ప్రొవిజనల్ సర్టిఫికెట్ల(పీసీ)ను జారీచేశారు. పీసీలు అందుకున్న విద్యార్థులకు ఆరు నెలల్లోగా స్నాతకోత్సవం నిర్వహించి ఒరిజినల్ డిగ్రీలను ప్రదానం చేయాల్సి ఉంటుంది. వాస్తవానికి యూనివర్సిటీ జారీచేసిన ప్రొవిజనల్ సర్టిఫికెట్(పీసీ) ఆరు నెలల పాటు చెల్లుబాటు అవుతుంది. నవంబరుతో గడువు ముగియడంతో వివిధ ప్రైవేటు, కార్పొరేట్ సంస్థల్లో ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవాలనుకునే విద్యార్థులకు ఇక్కట్లు తప్పడం లేదు. ఆయా సంస్థలు ఉద్యోగాల్లోకి తీసుకునే ముందు అభ్యర్థుల ఒరిజినల్ డిగ్రీ(ఓడీ)ల కోసం పట్టుపడుతున్నాయి. అలాగే, విదేశాల్లో ఉన్నత చదువులు, ఉద్యోగాలకు వెళ్లే అభ్యర్థులు, ఈ ఏడాది పీహెచ్‌డీ పూర్తి చేసిన అభ్యర్థులు సైతం తమ ఒరిజినల్ డిగ్రీ చేతికి ఎప్పుడు అందుతుందా అని ఎదురు చూస్తున్నారు.

నోటిఫికేషన్ ఇవ్వకుండా నిలువుదోపిడీ..

యూజీ, పీజీ కోర్సులు పూర్తిచేసిన విద్యార్థులకు డిగ్రీల ప్రదానం నిమిత్తం స్నాతకోత్సవం నిర్వహించాల్సి ఉంటుంది. గత జనవరి 5న జేఎన్‌టీయూ స్నాతకోత్సవం నిర్వహించగా, విద్యార్థులు దరఖాస్తు చేసుకునేందుకు వీలు కల్పిస్తూ గతేడాది డిసెంబరులోనే నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ ఏడాది డిసెంబరు నెల మరో రెండ్రోజుల్లో ముగుస్తున్నా, రానున్న జనవరిలో నిర్వహించాల్సిన స్నాతకోత్సవం నోటిఫికేషన్‌ను జేఎన్‌టీయూ అధికారులు జారీ చేయలేదు. నోటిఫికేషన్ జారీచేసి ఉంటే.. విద్యార్థులు తమ ఓడీకి దరఖాస్తు చేసుకొని కేవలం రూ.600లు చెల్లిస్తే సరిపోతుంది. అలాకానీ పక్షంలో ప్రి-కాన్వకేషన్ పేరుతో ఓడీ కోసం అభ్యర్థులు రూ.3,500 చెల్లించాల్సి ఉంటుంది. దీంతో స్నాతకోత్సవం నోటిఫికేషన్ జారీ చేయకుండా వర్సిటీ ఉన్నతాధికారులు విద్యార్థులను నిలువుదోపిడి చేస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఏడాది యూజీ కోర్సులు పూర్తి చేసిన వారు సుమారు 88,000 మంది ఉండగా, 11,000 మంది పీజీ కోర్సులు పూర్తి చేశారు. డాక్టర్ ఆఫ్ ఫార్మసీ(ఫార్మా-డి), డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ(పీహెచ్‌డీ) పూర్తి చేసిన వారు కలిపితే మరో 1,000 మందికి పైగా ఉండొచ్చని తెలుస్తోంది. మొత్తంగా సుమారు లక్ష మంది విద్యార్థులు ఎదురు చూస్తున్న స్నాతకోత్సవం కోసం నోటిఫికేషన్ జారీచేయకపోవడం విడ్డూరంగా ఉందని, కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ఇన్‌చార్జి వీసీ అయినా ఈ విషయమై దృష్టి సారించాలని విద్యార్థి సంఘాల ప్రతినిధులు విజ్ఞప్తి చేస్తున్నారు.



జేఎన్‌టీయూ పరిపాలనా భవనం



పడిపూజలో కాకర్ల గోపీకృష్ణ, అయ్యప్ప స్వాములు తదితరులు

● భక్తిశ్రద్ధలతో అయ్యప్ప పడిపూజ

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): అయ్యప్ప నామస్మరణలతో రావుగారి ఎస్టేట్ మార్మోగింది. కాకర్ల గోపీకృష్ణ పెరుస్వామి బుధవారం రాత్రి ఘనంగా అయ్యప్ప పడిపూజ నిర్వహించారు. సతీష్ గురుస్వామి హాజరై అయ్యప్ప స్వాములతో పూజ చేయించారు. పడిపూజ అనంతరం అల్పాహారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కాకర్ల రాము, అజయ్, సాయి, ప్రియా చౌదరి, గోపి, వంశీ, కేతినేని కిశోర్, అట్లూరి దీపక్, షేక్ సత్తార్, రమాదేవి, ఉమా, సుబ్బారావు, కొల్లూరి శ్రీనివాస్, గోరంట్ల కిశోర్, కొమ్మి సురేష్, వజ్జా సురేష్ తదితరులు పాల్గొన్నారు.



వంగవీటి మోహనరంగా విగ్రహం వద్ద పండ్లు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్, తదితరులు

వంగవీటి మోహనరంగాకు నివాళి

హైదర్‌నగర్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): వంగవీటి మోహనరంగా వర్ధంతిని ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో ఎల్లమ్మబండలో నిర్వహించారు. కార్యక్రమానికి కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్, జనసేననాయకుడు ప్రేమ్‌కుమార్ ముఖ్యఅతిథులుగా హాజరై ఆయన విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో భాగంగాపేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంగా కేవలం ఒక సామాజిక వర్గానికి చెందిన నేత మాత్రమే కాదని, బడుగు బలహీన వర్గాల వెన్నంటిఉండి వారికి అండగా నిలిచారని కొనియాడారు. పేదల సమస్యలపై నిత్యం పోరాడిన గొప్పనాయకుడన్నారు. కార్యక్రమంలో శివరాజ్‌గౌడ్, సీహెచ్ భాస్కర్, కె.శంకర్, పోశెట్టిగౌడ్, సత్యనారాయణ, మధు, దొరబాబు, రాంబాబు, చక్రవర్తి, ప్రసాద్, కృష్ణ, కాపుసంఘం సభ్యులు, రంగా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): వంగవీటి మోహన్ రంగా వర్ధంతిని గురువారం కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు, పగుడాల శిరీష బాబురావులతో కలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నిర్వహించారు. టెంపుల్ బస్టాపులోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషిని కొనియాడారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి కాపు సంఘం అధ్యక్షులు భరత్, బీఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరా, అడుసుమల్లి వెంకటేశ్వరరావు, రంగమోహన్, పులి మురళి, వలవల నాయుడు, పున్నారావు తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో..

వంగవీటి మోహన్ రంగాకు కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, గాలి బాలాజీ, కొప్పిశెట్టి దినేష్‌కుమార్, శేరి సతీష్‌రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, ఎల్.రాజా, గంధం రాజు, ప్రవీణ్‌కుమార్, ఫణీంద్ర కుమార్ తదితరులు ఉన్నారు.

జనసేన ఆధ్వర్యంలో..

కూకట్‌పల్లి నియోజకవర్గంలో జనసేన పార్టీ ఇన్‌చార్జి ముమ్మారెడ్డి ప్రేమకుమార్ వంగవీటి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మధ్యాహ్నం జరిగిన అన్నదానంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కొల్లా శంకర్, సుబ్బు, అంజి తదితరులు పాల్గొన్నారు.



చిన్నారులకు పండ్లు పంపిణీ చేస్తున్న శివరామ్ మిత్రమండలి

అనాథ పిల్లలు, వృద్ధులకు పండ్ల పంపిణీ

హైదర్‌నగర్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): సీనియర్ జర్నలిస్ట్ శివరామ్ వర్ధంతిని పురస్కరించుకుని శివరామ్ మిత్రమండలి ఆధ్వర్యంలో గురువారం మయూరి లేఔట్‌లో ఆశ్రయ ఓల్డేజ్ హోమ్‌లో అనాథ పిల్లలు, వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ముందుగా శివరామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గుంటుపల్లి వేదిక్, శివరాం మిత్రమండలి అధ్యక్షుడు గుంటుపల్లి వంశీకృష్ణ, సోదరుడు శ్రీనివాస్, నేలపాటి కరుణాకర్, కోటపాటి రమేష్, సమేపల్లి ఆదినారాయణ, వెంకట్రావు, అక్కినేని సుధాకర్, రాజుచౌదరి, వెంకట్రావ్ కొమ్మినేని తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లిలో బాలుడి అదృశ్యం



డి.సుశాంక్

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): సైకిల్ తొక్కుకుంటానని ఇంట్లో చెప్పి బయటకు వెళ్లిన బాలుడు అదృశ్యమైన సంఘటన కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. కూకట్‌పల్లి మసీదు వెనకాల లింగారావు నిలయంలో ఉండే డి.సుశాంక్ అలియాస్ అభి (13) దివ్యాంగుడు. గురువారం మధ్యాహ్నం ఒంటి గంటకు ఇంటి నుంచి బయటకు వచ్చిన బాలుడు రాత్రి వరకు తిరిగి రాలేదు. ఎంత వెతికినా ఆచూకీ తెలియకపోవడంతో తండ్రి వెంకటరమణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అడ్మిన్ ఎస్సై రామకృష్ణ తెలిపారు.

ఏడుగురి పేకాటరాయుళ్ల అరెస్టు

● రూ.42 వేలు స్వాధీనం

హైదర్‌నగర్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో పేకాట ఆడుతున్న ఏడుగురిని పోలీసులు అరెస్టు చేశారు. హైదర్‌నగర్ డివిజన్ శ్రీనివాసకాలనీలో బీఎంఆర్ హైట్స్ ప్లాట్ నంబర్ 302లో పేకాట ఆడుతున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు బాలానగర్ ఎస్ఓటీ పోలీసులు దాడి చేశారు. పేకాట ఆడుతున్న రాము, వంశీ, రాజేష్, మనోహర్, వెంకట్ శివరామరాజు, శ్రీహరిరాజు, సీతారామరాజును అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.42, 420 స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణ నిమిత్తం వారిని కేపీహెచ్‌బీ పోసులకు అప్పగించారు. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మహిళ మెడలో చైన్ స్నాచింగ్

హైదర్‌నగర్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): నడుచుకుంటూ వెళ్తున్న మహిళ వెనక నుంచి వచ్చిన ఓ దుండగుడు ఆమె మెడలోని గొలుసు తెంచుకుని పారిపోయిన ఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. కేపీహెచ్‌బీ కాలనీ-6వ ఫేజ్‌లో సాయితేజ టవర్స్‌లో నివాసం ఉండే మేక మణి(56) బుధవారం రాత్రి తమ ఇంటికి సమీపంలో అరటికాయలు కొనేందుకు మరో మహిళతో కలిసి వెళ్లి ఇంటికి తిరిగి వస్తుంది. ఈ క్రమంలో వెనుక నుంచి నడుచుకుంటూ వచ్చిన యువకుడు మణి మెడలోని నాలుగు తులాల బంగారు గోలుసు లాక్కుని పరారయ్యాడు. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు అపార్ట్‌మెంట్ సీసీ టీవీలో రికార్డు అయ్యాయి. బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మహిళలు రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్నప్పుడు కొంగు లేక చేతి రుమాలు వంటికి మెడపై కప్పుకుని వెళ్లాలని, రోడ్డుపై నడుచుకుంటు వెళ్లేటప్పుడు మరింత జాగ్రత్తగా ఉండాలని ఏసీపీ శ్రీనివాసరావు సూచించారు.

ప్రజల మనోభావాలు దెబ్బతీసే వ్యాఖ్యలు సహించం

● ఎమ్మెల్యే మాధవరం

హైదర్‌నగర్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో స్థిర నివాసం ఏర్పరుచుకున్న ఆంధ్రప్రాంత వాసులపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి వ్యాఖ్యలు గర్హనీయమని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. గురువారం ఆయన క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు శిక్షణ తరగతుల్లో నేర్చుకుంది ఇదేనా కనీసం ఏం మాట్లాడుతున్నాం అనే విజ్ఞత లేకపోవడం చాలా దురదృష్టం కరమన్నారు. హైదరాబాద్ మహానగరంలో సినీ పరిశ్రమ ద్వారా లక్షల మంది ఉపాధి పొందుతున్నారని అందరూ మన బిడ్డలేనని దచేసి ఆంధ్ర, తెలంగాణ భావన తేవద్దని హితవు పలికారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే భూపతిరెడ్డి తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.



గౌతమ్‌నగర్‌లో కమిటీ హాల్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ సతీష్‌గౌడ్

కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమిపూజ

ఫతేనగర్ డివిజన్ గౌతమ్‌నగర్‌లోని ఆల్ అన్సారి సొసైటీ ఆధ్వర్యంలో 210 గజాలలో వారిసొంత స్థలంలో నిర్మించ తలపెట్టిన కమ్యూనిటీ హాల్ పనులను గురువారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ సతీష్‌గౌడ్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతే పేద ప్రజల వివాహాల కోసం కమ్యూనిటీ హాల్ నిర్మించడం అభినందనీయమని కమిటీ సభ్యులను అభినందించారు. కమిటీ హాల్ నిర్మాణానికి తనవంతు సహకారాన్ని అందిస్తామన్నారు. కార్యక్రమంలో జహీర్ సల ఉద్దీన్, అధ్యక్షుడు ఎండీ గౌస్, ఉపాధ్యక్షుడు యూసఫ్, ఎండీ ఖలీల్ గోరేమియా, నిస్సార్, అహ్మద్, ఎండీ ముజీబ్, అక్రం తదితరులు పాల్గొన్నారు.

ప్రజాకవి కాళోజీకి పీవీ స్మారక పురస్కారం

- డాక్టర్ నలిమేళా భాస్కర్‌కు ప్రదానం రేపు
- హాజరు కానున్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

బర్కత్‌పుర, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): ప్రజాకవి, మాజీ ప్రధాని పీవీ నరసింహారావు స్మారక పురస్కారం 2024ను ప్రముఖ ప్రజాకవి, పద్మవిభూషణ్ దివంగత కాళోజీ నారాయణరావుకు ప్రదానం చేస్తున్నట్లు పీవీ నరసింహారావు మెమోరియల్ ఫౌండేషన్ వెల్లడించింది. గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఫౌండేషన్ సలహాదారులు పద్మశ్రీ డాక్టర్ హనుమాన్ చౌదరి, ఆర్టీఐ మాజీ కమిషనర్ పి.విజయబాబు, విశ్రాంత ఐఏఎస్ ఎం.బాలలత, ప్రధాన కార్యదర్శి మాదంశెట్టి అనిల్‌కుమార్ మాట్లాడారు. పీవీ నరసింహారావు స్మారక పురస్కారం 2024 ప్రజాకవి కాళోజీ నారాయణరావు అనుచరుడు, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ నలిమేళా భాస్కర్‌కు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. గతంలో పీవీ నరసింహారావు స్మారక పురస్కారం పద్మవిభూషణ్ రతన్‌నావల్ టాటా, దలైలామాకు అందజేయడం జరిగిందన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పద్మశ్రీ డాక్టర్ హనుమాన్ చౌదరి

ఈనెల 28న రవీంద్రభారతిలో జరిగే అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమానికి గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ముఖ్యఅతిథిగా హాజరవుతారని, స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, ఎంపీ ఆర్.కృష్ణయ్య, ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి, ఎమ్మెల్సీలు జీవన్ రెడ్డి, సురభి వాణిదేవి, అమేర్ అలీఖాన్, మాజీ ఎంపీ కె.వి.రామచంద్రరావు, సాంస్కృతిక సారథి చైర్మన్ వెన్నెల గద్దర్ తదితరులు హాజరవుతారని తెలిపారు. సమావేశంలో న్యాయవాది శ్రీకర్‌శర్మ, సూర్యనాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ అమలు చేయించడమే ఏకైక లక్ష్యం

- ఫిబ్రవరి 3న ‘వెయ్యి గొంతులు-లక్ష డప్పులు’కు తరలిరావాలి
- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ

అల్వాల్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణ సాధన కోసం 30 ఏళ్లుగా రాజీలేని పోరాటం చేశామని, మాదిగల పోరాటంలో న్యాయబద్ధతను గ్రహించి సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ చేసుకునే అధికారం రాష్ట్రాలకు ఉందని చారిత్రాత్మకమైన తీర్పు ఇచ్చిందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ అన్నారు. గురువారం అల్వాల్ లోతుకుంటలో ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అనుబంధ సంఘాల కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంద కృష్ణమాదిగ మాట్లాడుతూ సుదీర్ఘ పోరాటం వల్ల దక్కిన విజయ ఫలాలను అందుకునే సమయంలో ఎస్సీ వర్గీకరణను అడ్డుకోవడానికి మాల సామాజికవర్గంలోని కొంతమంది స్వార్థపరులు కుట్రలకు తెరలేపారని ఆరోపించారు. ఆ కుట్రలను తిప్పికొట్టాల్సిన బాధ్యత మాదిగ ప్రజల మీద ఉందన్నారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకుల కుట్రలను ఎదుర్కోవడానికి ఫిబ్రవరి 3 వ తేదిన మాదిగ కళానేతలతో వెయ్యి గొంతులు-లక్ష డప్పుల కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. కొన్నేళ్లుగా సమాజ వికాసం కోసం మోగిన డప్పులు ఈసారి జాతి విముక్తి కోసం మోగబోతున్నాయన్నారు. ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకించడమంటే అంబేద్కరును వ్యతిరేకించడమే అవుతుందన్నారు. వెయ్యి గొంతులు- లక్ష డప్పులు కార్యక్రమంతో వర్గీకరణ వ్యతిరేకుల కుట్రలను తిప్పికొడుతామన్నారు. డప్పులను సంకకు వేసుకొని లక్షలాదిగా మాదిగ బిడ్డలు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ

ఈ కార్యక్రమంలో కళాకారుడు ఏపూరి సోమన్న, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్‌నరేష్ మాదిగ, మచ్చ దేవేందర్, రాంబాబు, వెంకటస్వామి మాదిగ, ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు చిప్పలపల్లి సోమశేఖర్ మాదిగ, జాతీయ ప్రధానకార్యదర్శి కోళ్ల శివ మాదిగ, బిక్షపతి మాదిగ, మహిళా రాష్ట్రనాయకురాలు లతమాదిగ, భైరవపోగు శివకుమార్‌మాదిగ, స్వామి మాదిగ, చిరంజివి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

నగరానికి టిబెటియన్ల ర్యాలీ

సికింద్రాబాద్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): చైనా నుంచి టిబెటియన్లకు స్వాతంత్ర్యం కావాలని కోరుతూ టిబెట్‌కు చెందిన టిబెటియన్ యూత్ కాంగ్రెస్ ప్రతినిధులు చేపట్టిన ర్యాలీ గురువారం 36వ రోజు హైదరాబాద్‌కు చేరింది. ఈ ర్యాలీని సికింద్రాబాద్ ఎంజీరోడ్డులోని గాంధీ విగ్రహంవద్ద ప్రముఖ మెజీషియన్ సామల వేణు, ప్రొఫెసర్ ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశం నుంచి టిబెట్‌కు కొన్ని దశాబ్దాల నుంచి మద్దతు లభిస్తుందని, ఇందుకు కృతజ్ఞతగా బైక్ ర్యాలీ ప్రారంభించామని తెలిపారు. నవంబరు 22న అరుణాచల్‌ప్రదేశ్ నుంచి ప్రారంభమైన ర్యాలీ 11 మంది సభ్యులతో 20 వేల కిలోమీటర్లు తిరిగి ఢిల్లీలో ముగుస్తుందని తెలిపారు.



బైక్ ర్యాలీలో పాల్గొన్న వారిని సత్కరిస్తున్న దృశ్యం





మబ్బులు, చిరు జల్లులతో గురువారం నగర వాతావరణం మారిపోయింది. దుర్గం చెరువు పరిసరాలు ఇలా కనువిందు చేశాయి.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు ఇలా ఉన్నాయి. టమోట రూ.13, వంకాయ రూ.18, బెండకాయ రూ.23, పచ్చి మిర్చి రూ.35, బజ్జి మిర్చి రూ.35, కాకరకాయ రూ.35, బీరకాయ రూ.35, క్యాబేజీ రూ.15, బీన్స్ రూ.45, క్యారెట్ రూ.32, గోబి పువ్వు రూ.25, దొండకాయ రూ.45, చిక్కుడు కాయ రూ.35, గోరు చిక్కుడు రూ.32, బీట్‌రూట్ రూ.35, క్యాప్సికం రూ.47, ఆలుగడ్డ రూ.25, కీర రూ.18, దోసకాయ రూ.18, సొరకాయ రూ.20, పొట్లకాయ రూ.18, కంద రూ.60, ఉల్లిపొరక రూ.35, ఉల్లిగడ్డ రూ.34, మామిడి కాయ రూ.15-20, అరటికాయ రూ.8-9, చామగడ్డ రూ.37, ముల్లంగి రూ.4-5, చిలగడ దుంప రూ.23, గుమ్మడికాయ రూ.30, నిమ్మకాయలు రూ.30-40, మునగ కాయలు రూ.12-16, బొప్పాయి రూ.40, పుట్టగొడుగులు రూ.40, ఎండు మిర్చి రూ.220, అల్లం రూ.160, వెల్లుల్లి రూ.360, చింతపండు రూ.140, పండు మిర్చి రూ.80, ఉసిరి రూ.45, కరివేపాకు రూ.100 పర్వల్ రూ.55, పల్లికాయ రూ.60, లోబా రూ.23, ఆ కాకరకాయ రూ.60. పైన పేర్కొన్న ధరలు ఈరోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.



పీఆర్‌టీయూటీఎస్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

పీఆర్‌టీయూటీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

హైదర్‌నగర్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): పీఆర్‌టీయూటీఎస్ కూకట్‌పల్లి మండల శాఖ క్యాలెండర్‌ను మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు రామేశ్వర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి ఆనంద్‌రెడ్డి గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి మండల పీఆర్‌టీయూటీఎస్ అధ్యక్షుడు వెంకట్, మండల ప్రధాన కార్యదర్శి విట్టల్, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు నరేందర్‌గౌడ్, మండల అసోసియేట్ అధ్యక్షుడు చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడు వీరేందర్, జిల్లా కార్యదర్శి ప్రదీప్‌సింగ్ పాల్గొన్నారు.



దుప్పట్లు పంపిణీ చేస్తున్న ప్రేమకుమార్, గోగిశెట్టి భాస్కర్ తదితరులు

పేదలకు దుప్పట్లు, ఆహార పొట్లాల పంపిణీ

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): శ్రీకృష్ణ దేవరాయ కాపు యువసేన ఆధ్వర్యంలో గురువారం రాత్రి కేపీహెచ్‌బీలో నిరు పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. వంగవీటి మోహన్‌రంగా వర్ధంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లయన్ ప్రేమకుమార్ హాజరై రోడ్ల వెంట నిద్రిస్తున్న వారిని గుర్తించి దుప్పట్లు, ఆహార పొట్లాలను అందజేశారు. చలికాలంలో నిరు పేదలు చలితో తీవ్ర ఇబ్బందులు పడుతున్న వారికి సహాయం చేయడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో కాపు సంఘం అధ్యక్షులు భరత్ కుమార్, గోగిశెట్టి భాస్కర్, పాలిశెట్టి గోపీ, అడప శేషు, హనుమంతు, బాలు, దాసరి శ్రీనివాస్, సుంకర సాయి తదితరులు.

సీపీఐ శతాబ్ది ఉత్సవాలు

హైదర్‌నగర్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): భారత కమ్యూనిస్టు పార్టీ వ్యవస్థాపక శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా కూకట్‌పల్లి మండల పరిధిలో రాజీవ్‌గాంధీనగర్ నుంచి కూకట్‌పల్లిలోని సీపీఐ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కూకట్‌పల్లి శాఖ కార్యదర్శి మనోచారి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి కూకట్‌పల్లి మండల కార్యదర్శి కృష్ణ ముఖ్యఅతిథిగా హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ పార్టీ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తుందన్నారు.



ర్యాలీలో పాల్గొన్న సీపీఐ నాయకులు

కార్యక్రమంలో నాయకులు శివప్రసాద్, షణ్ముక్‌రావు, కృష్ణ, రాములు, దావీర్‌రాజు గౌడ్, నారాయణ్, ఉమారాణి, చంద్రమ్మ, రిజ్వానా తదితరులు పాల్గొన్నారు.

అంతర్గత దారులు.. అంతేనా?

- సుభాష్‌చంద్రబోస్‌నగర్‌లో సీసీ రోడ్లు వేయని వైనం
- ప్రతి గల్లీలో మట్టిరోడ్లు, డ్రైనేజీ మ్యాన్‌హోళ్ల ధ్వంసం


ఆజం మంజిల్ సమీపంలో రోడ్డు దుస్థితి


ఇంటి నంబరు 27-205 వద్ద గుంతలతో ఉన్న రోడ్డు

కుత్బుల్లాపూర్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం సర్కిల్‌లోని కొన్ని బస్తీల్లో అంతర్గత రహదారులు అందుబాటులో లేవంటే అతిశయోక్తి కాదు. డివిజన్ పరిధిలోని సుభాష్‌చంద్రబోస్‌నగర్‌ను ఇందుకు ఉదాహరణగా చెప్పుకోవచ్చు.

ఈ బస్తీ ఏర్పడి దశాబ్దాలు కావస్తోంది. ఇక్కడ వందల సంఖ్యలో నివాసాలు, వేలలో ప్రజలు నివసిస్తున్నారు. కానీ బస్తీ వారికి కనీస మౌలిక వసతులు కల్పించడంలో పాలకులు, అధికారులు విఫలమయ్యారని చెప్పవచ్చు. తాగునీరు అంతంత మాత్రమే. వీధి దీపాలూ సరిగా పని చేయవు. ఇక అంతర్గత రహదారుల పరిస్థితి కూడా అంతంతమాత్రంగానే ఉంది. గత సంవత్సరం భూగర్భ డ్రైనేజీ పైప్‌లైన్ వేయడంతో రోడ్లు వేస్తారని బస్తీవాసులు ఎంతో ఆనందపడ్డారు. కానీ వారి ఆశలు అడియాశలయ్యాయి. బస్తీలో సీసీరోడ్లు వేసేందుకు వీలుగా డ్రైనేజీ మ్యాన్‌హోళ్లను ఎత్తుగా కట్టించారు. కానీ అధికారులు సీసీ రోడ్లు వేయడం మర్చిపోయారు. దీంతో రాకపోకలు సాగించేందుకు వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు తెలుపుతున్నారు.

పట్టించుకోని ప్రజాప్రతినిధులు

ఇక్కడి బస్తీవాసులకు తమ పరిధిలోని ప్రజాప్రతినిధులు, అధికారులు ఎవరంటే తెలియదంటున్నారంటే వారి పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ఎన్నికల సమయంలో తప్ప ఆ తర్వాత మా బస్తీకి రాలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులైతే సమస్యలను పరిష్కరించిన దాఖలాలులేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

నిధులు రాలేదు

ఈ విషయంపై సర్కిల్ ఉప కమిషనర్ మల్లారెడ్డిని వివరణ కోరగా సుభాష్‌చంద్రబోస్‌నగర్‌లో రోడ్లు వేయాలని ప్రజావాణిలో కూడా ఫిర్యాదులు అందాయి. ప్రతిపాదనలు రూపొందించి ఉన్నతాధికారులకు అందించామని, నిధులు మంజూరు కాకపోవడంతో రోడ్లు వేయలేదని స్పష్టం చేశారు.


ఎన్‌సీఎల్ కాలనీ వద్ద రాంగ్‌రూట్‌లో ప్రయాణిస్తున్న వాహనదారులు


సుచిత్రా చౌరస్తాలో రాంగ్‌రూట్‌లో ప్రయాణిస్తున్న వాహనదారులు

రాంగ్‌రూట్ ప్రమాదమని తెలిసినా..

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 26(ఆంధ్రజ్యోతి): రాంగ్ రూట్ ప్రయాణం ప్రమాదమని తెలిసినా, వాహనదారుల్లో మార్పు కనిపించడం లేదు. పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చి, చలానులు విధించినా వాహనదారుల్లో బుద్ధిమారడం లేదు. అల్వాల్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధి 44వ జాతీయ రహదారిపై ఫ్లైఓవర్ పనులు జరుగుతున్నాయి. దీంతో ట్రాఫిక్ జామ్ కాకుండా పోలీసులు అక్కడక్కడ సర్వీస్‌రోడ్లలో డివైడర్లను ఏర్పాటు చేశారు. అయితే వాహనదారులు తిరిగి రావాల్సివస్తోందని, వెన్నెలగడ్డ నుంచి సుచిత్రా చౌరస్తా సిగ్నల్స్, నార్త్ ఎన్‌సీఎల్ వద్ద రాంగ్‌రూట్‌లోనే ప్రయాణం కొనసాగిస్తున్నారు. ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.



పేట్‌బషీరాబాద్‌లో

ద్విచక్రవాహనంలో పెట్రోల్ అయిపోవడంతో, మరో వాహనదారు ఆ వాహనాన్ని కాలితో నెడుతున్నాడు. వాహనదారులు ఇలా ప్రవర్తిస్తుండటంతో ఏమి జరుగుతుందోనని పలువురు భయాందళనకు గురవుతున్నారు.

మందులకు కొరత లేదు

కుత్బుల్లాపూర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యుడు కౌశిక్



కుత్బుల్లాపూర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు కౌశిక్ ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆస్పత్రిలో వైద్య సేవలు, ఇతర సౌకర్యాల గురించి పలు విషయాలను వెల్లడించారు.

- కుత్బుల్లాపూర్, (ఆంధ్రజ్యోతి)

- **ఆరోగ్యకేంద్రంలో ఎంతమంది సిబ్బంది ఉన్నారు? మీ పరిధిలో ఎంత జనాభా ఉంది?**
సర్కిల్ పరిధిలో 82,283 జనాభాకు సరిపడేలా నాతో పాటు 10 మంది సిబ్బంది ఉన్నారు. 16 మంది ఆశావర్కర్లు, శిక్షణలో ఉన్న ఇతర సిబ్బంది ఉన్నారన్నారు..
- **ఇక్కడ ఎక్కువమంది ఎలాంటి వైద్యం చేయించుకోవడానికి వస్తుంటారు?**
టీబీ ఉన్న వారు వస్తుంటారు. వారికి సరిపడేలా యంత్రాలు, మందులు తెప్పించి చికిత్స చేస్తామని చెప్పారు.
- **డెలివరీ కేసులు చేస్తున్నారా..?**
ప్రతినెలా 6 నుంచి 8 మందికి డెలివరీలు చేస్తుంటాం. అన్నీ కూడా సాధారణ డెలివరీలే.
- **వ్యాక్సినేషన్‌ల గురించి చెప్పండి?**
ప్రస్తుతం ఆరోగ్యకేంద్రం పరిధిలోని కుత్బుల్లాపూర్, జీడిమెట్ల డివిజన్లలో నాలుగు వ్యాక్సినేషన్ కేంద్రాలున్నాయి. అవసరమైన వారికి వ్యాక్సినేషన్‌లు వేస్తున్నామని చెప్పారు.
- **ఆరోగ్యకేంద్రంలో ఎలాంటి రోగ నిర్ధారణ పరీక్షలు చేస్తుంటారు?**
మా వద్ద రక్త పరీక్షలతో పాటు బీపీ, షుగర్, మహిళలకు సంబంధించిన పరీక్షలు చేస్తున్నామన్నారు.
- **మందుల కొరత ఉందా?**
ప్రస్తుతం ప్రజలకు అవసరమైన మేర మందులు అందుబాటులో ఉన్నాయి. ఎలాంటి కొరత లేదని తెలియజేశారు.

రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలి

జనవరి 3న రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాల ముట్టడి : ఎంపీ ఆర్.కృష్ణయ్య


చలో కలెక్టరేట్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీ ఆర్.కృష్ణయ్య, వేముల రామకృష్ణ తదితరులు

బర్కత్‌పుర, డిసెంబరు 26(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వానికి కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లింపుపై ఉన్న శ్రద్ధ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదలపై లేదని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య ఆరోపించారు. 16 లక్షల 75 వేల మంది విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు 4 వేల కోట్ల రూపాయలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ జనవరి 3న రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాలను ముట్టడిస్తున్నట్టు ఆయన హెచ్చరించారు. గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ ఆధ్వర్యంలో బీసీ విద్యార్థుల కోర్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 నెలలు పూర్తయినా ఒక్క రూపాయి కూడా స్కాలర్‌షిప్ బిల్లులు విడుదల చేయలేదని ఆరోపించారు.

రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రికి కాంట్రాక్టర్లపై ఉన్న ప్రేమ విద్యార్థులపై లేదని, ఈ పద్ధతి మార్చుకోకపోతే విద్యార్థుల తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. 11 నెలల్లో ప్రభుత్వం 80 వేల కోట్ల రూపాయల అప్పులు తెచ్చారని లక్ష కోట్ల ఆదాయం వచ్చిందని ఇందులో కాంట్రాక్టర్లకు ఎంత చెల్లించారు, ఇతర బిల్లులకు ఎంత కేటాయించారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గతంలో కళాశాల యాజమాన్యాలు బంద్ చేస్తే విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని వాటిని తెరిపించామని, అయినా ప్రభుత్వానికి గుర్తు రాలేదన్నారు. అన్ని విద్యార్థి, ప్రజా సంఘాలను కలుపుకుని నిరవధికంగా కళాశాలలను బంద్ చేయిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో బీసీ సంఘాల నేతలు నీల వెంకటేష్, జిల్లపల్లి అంజి, పి.రాజేందర్, రాంకోటి ముదిరాజ్, రఘుపతి, చంద్రశేఖర్, బి.రాజేందర్, నిమ్మల వీరన్న, ఉమేష్, రమేష్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను సన్మానించిన డీసీఎం వాహన యజమానులు

పార్కింగ్ స్థలం కేటాయించాలి

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి) : కొంపల్లి మున్సిపాలిటీలో డీసీఎంలు నిలిపేందుకు పార్కింగ్ స్థలాన్ని కేటాయించాలని అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కు గురువారం ఆయన కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్కింగ్ లేకపోవడంతో రహదారుల పక్కనే పార్కింగ్ చేస్తుండటంతో చేయడంతో పోలీసులు ఫోటోలు తీసి, చలానాలు విధిస్తున్నారని వాపోయారు. మున్సిపల్‌లోని ఫ్లైఓవర్ వద్ద పార్కింగ్‌కు స్థలాన్ని కేటాయించాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో టీఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సమ్మయ్య యాదవ్, కొంపల్లి డీసీఎంల అసోసియేషన్ అధ్యక్షుడు మల్లిఖార్జున్, డీసీఎం ఓనర్లు, డ్రైవర్లు పాల్గొన్నారు.

ఐఏఆర్ఐ డైరెక్టర్‌గా శ్రీనివాసరావు

రాజేంద్రనగర్, డిసెంబరు 26(ఆంధ్రజ్యోతి): రాజేంద్రనగర్‌లోని నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్ (నార్మ్) డైరెక్టర్‌గా కొనసాగుతున్న డాక్టర్ చెరుకుమల్లి శ్రీనివాసరావు గురువారం న్యూఢిల్లీలోని ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఐఏఆర్ఐ) డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఆయన నార్మ్ నుంచి రిలీవ్ అయ్యారు. నార్మ్‌కు రెండు పర్యాయాలు డాక్టర్ సీహెచ్ శ్రీనివాసరావు డైరెక్టర్‌గా పనిచేశారు. ఆయన హయాంలో నార్మ్‌ను సుందరంగా తీర్చిదిద్దారు. నార్మ్ క్యాంపస్‌లోని ప్రతి చెట్టుకు ఆయన నెంబరింగ్ చేయించారు. ముళ్ల చెట్లతో ఉన్న స్థలాన్ని ఆయన అందమైన పార్కుగా అభివృద్ధి చేశారు.


డా.సీహెచ్ శ్రీనివాసరావు

నార్మ్ డైరెక్టర్ కార్యాలయం పక్కన సహజ సిద్ధంగా ఏర్పడిన పెద్ద గుంత ప్రాంతాన్ని చెరువుగా అభివృద్ధి చేసి అందులో చేపల పెంపకం చేపట్టారు. సమీకృత వ్యవసాయం ఎలా చేయవచ్చో రైతులకు, శిక్షణకు వచ్చే అధికారులకు తెలిపేలా ఈ కొలనును అభివృద్ధి చేశారు. రోడ్లను అభివృద్ధి చేశారు. భారత వ్యవసాయ పరిశోధన మండలి (ఐసీఏఆర్) నిర్వహించే క్రీడలకు వేదికంగా నార్మ్‌ను తీర్చిదిద్దారు. నార్మ్‌లో పనిచేస్తున్న నాలుగవ తరగతి సిబ్బందిని పర్మినెంట్ చేయడంలో డాక్టర్ సీహెచ్ శ్రీనివాసరావు కృషి ఎంతో ఉంది.

నగరానికి టిబెటియన్ల ర్యాలీ

సికింద్రాబాద్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): చైనా నుంచి టిబెటియన్లకు స్వాతంత్ర్యం కావాలని కోరుతూ టిబెట్‌కు చెందిన టిబెటియన్ యూత్ కాంగ్రెస్ ప్రతినిధులు చేపట్టిన ర్యాలీ గురువారం 36వ రోజు హైదరాబాద్‌కు చేరింది. ఈ ర్యాలీని సికింద్రాబాద్ ఎంజీరోడ్డులోని గాంధీ విగ్రహం వద్ద ప్రముఖ మెజీషియన్ సామల వేణు, ప్రొఫెసర్ ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశం నుంచి టిబెట్‌కు కొని దశాబ్దాల నుంచి మద్దతు లభిస్తుందని, ఇందుకు కృతజ్ఞతగా బైక్ ర్యాలీ ప్రారంభించామని తెలిపారు. నవంబరు 22న అరుణాచల్‌ప్రదేశ్ నుంచి ప్రారంభమైన ర్యాలీ 11 మంది సభ్యులతో 20 వేల కిలోమీటర్లు తిరిగి ఢిల్లీలో ముగుస్తుందని తెలిపారు.


బైక్ ర్యాలీలో పాల్గొన్న వారిని సత్కరిస్తున్న దృశ్యం

ఎస్సీ వర్గీకరణ అమలు చేయించడమే లక్ష్యం

● ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ

అల్వాల్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణ సాధన కోసం 30 ఏళ్లుగా రాజీలేని పోరాటం చేశామని, పోరాటంలో న్యాయబద్ధతను గ్రహించి సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణ చేసుకునే అధికారం రాష్ట్రాలకు ఉందని తీర్పు ఇచ్చిందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ అన్నారు. గురువారం అల్వాల్ లోతుకుంటలో ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అనుబంధ సంఘాల కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కృష్ణమాదిగ మాట్లాడుతూ సుదీర్ఘ పోరాటం వల్ల దక్కిన విజయ ఫలాలను అందుకునే సమయంలో ఎస్సీ వర్గీకరణను అడ్డుకోవడానికి మాల సామాజికవర్గంలోని స్వార్థపరులు కుట్రలకు తెరలేపారని ఆరోపించారు. ఆ కుట్రలను తిప్పికొట్టాల్సిన బాధ్యత మాదిగ ప్రజల మీద ఉందన్నారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకుల కుట్రలను ఎదుర్కొవడానికి మాదిగ కళానేతలతో ఫిబ్రవరి 3న వెయ్యి గొంతులు-లక్ష డప్పుల కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. కొన్నేళ్లుగా సమాజ వికాసం కోసం మోగిన డప్పులు ఈసారి జాతి విముక్తి కోసం మోగబోతున్నాయన్నారు. ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకించడమంటే అంబేద్కరును వ్యతిరేకించడమే అవుతుందన్నారు. ఈ కార్యక్రమంతో వర్గీకరణ వ్యతిరేకుల కుట్రలను తిప్పికొడుతామన్నారు. డప్పులను సంకకు వేసుకొని లక్షలాదిగా మాదిగ బిడ్డలు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాకారుడు ఏపూరి సోమన్న, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్‌నరేష్ మాదిగ, మచ్చ దేవేందర్, రాంబాబు, వెంకటస్వామి మాదిగ, ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు చిప్పలపల్లి సోమశేఖర్ మాదిగ, జాతీయ ప్రధానకార్యదర్శి కోళ్ల శివ మాదిగ, బిక్షపతి మాదిగ, మహిళా రాష్ట్రనాయకురాలు లతమాదిగ, భైరవపోగు శివకుమార్‌మాదిగ, స్వామి మాదిగ, చిరంజీవి మాదిగ పాల్గొన్నారు.


నూతన కార్యవర్గానికి నియామకపత్రాన్ని అందిస్తున్న వడ్డెర సంఘం నాయకులు

నూతన కార్యవర్గం ఎన్నిక

గాజులరామారం, డిసెంబరు26(ఆంధ్రజ్యోతి): వడ్డెర సంఘం నూతన కార్యవర్గాన్ని షాపూర్‌నగర్‌లోని కార్యాలయంలో అఖిల భారత వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షుడు లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. తెలంగాణ మహిళా విభాగ కార్యదర్శిగా ఇ.పార్వతి, తెలంగాణ కార్మికవిభాగ ప్రధాన కార్యదర్శిగా ఇ.నగేష్, సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా విశ్వసుందర్, గ్రేటర్ హైదరాబాద్ యూత్ అధ్యక్షునిగా నాగరాజు(చిన్న) ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి జీ.శ్రీనివాస్, జాతీయ మహిళా అధ్యక్షురాలు తిరుమలాదేవి, తెలంగాణ మహిళా అధ్యక్షురాలు రమ, రాష్ట్ర కార్మిక విభాగ అధ్యక్షులు సాతాల గోపాల్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు గిరిబాబు, జిల్లా అధ్యక్షుడు వెంకటేష్‌లు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

గాజులరామారం, డిసెంబరు 26(ఆంధ్రజ్యోతి): గాజులరామారం 11కేవి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మత్తుల కారణంగా శుక్రవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు సరఫరాకు అంతరాయం ఉంటుందని ఏఈ చైతన్యభార్గవ్ తెలిపారు. గాజులరామారం గ్రామం, బాలాజీ లేఅవుట్, ఉషోదయ కాలనీ ఫేజ్-1, 2లు, ఇందిరానగర్, రొడామిస్త్రీనగర్, జహంగీర్ బస్తీ, వివేకానంద నగర్, ఎస్‌సీబీనగర్, శ్రీరాంనగర్, హజ్‌అలీ మసీద్‌రోడ్డు, బేకరిగడ్డ, వల్లభాయ్‌పటేల్‌నగర్, భవానీనగర్, పీపీనగర్, గాజులరామారం చౌరస్తా, శ్రీవెన్ ఎన్‌క్లేవ్, ఓక్షితాహిల్స్ తత్వా స్కూల్‌లైన్లలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు తెలిపారు.

డివైడర్లు తొలగించాలి

నిజాంపేట్, డిసెంబరు 26(ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కౌసల్యాకాలనీ గుల్‌మొహర్ అపార్టుమెంట్ ఎదురుగా నూతనంగా నిర్మిస్తున్న ఎస్ఎస్ఆర్ ప్రాజెక్టు నిర్వాహకులు రోడ్డును ఆక్రమించి డివైడర్లను ఏర్పాటుచేశారు. దీనివల్ల కాలనీవాసులకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడం వెనుక అంతర్యామేమిటని స్థానికులు మండిపడుతున్నారు.


జెండావిష్కరిస్తున్న యూసుఫ్

సీపీఐ ఆవిర్భావ వేడుకలు

జీడిమెట్ల, డిసెంబరు 26(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్‌లోని పలు ప్రాంతాల్లో భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎర్రజెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బూర్జువా వర్గ రాజకీయాలను కూలదోసి కార్మిక రాజ్యాన్ని ఏర్పాటు చేసేది సీపీఐ పార్టీనేనని అన్నారు. షాపూర్‌నగర్, గాజులరామారం, జగద్గిరిగుట్ట, రంగారెడ్డినగర్ ప్రాంతాల్లో సీపీఐ జాతీయసమితి సభ్యులు యూసుఫ్, రాష్ట్ర నాయకులు ఏసురత్నం, నియోజకర్గం కార్యదర్శి ఉమామహేష్‌లు జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు స్వామి, హరినాథ్, దుర్గయ్య, నర్సింహ్మరెడ్డి, సదానంద్, శ్రీనివాస్, హైమావతి, సత్యవతి, భాస్కర్ పాల్గొన్నారు.



పటాకులు కాల్చడంతో వెలువడుతున్న పొగ

డీజే నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి

కుత్బుల్లాపూర్, డిసెంబరు 26(ఆంధ్రజ్యోతి): కాకతీయనగర్ నుంచి చింతల్ వెళ్లే రోడ్డు సహారా రెస్టారెంట్ సమీపంలో బుధవారం రాత్రి బెంగళూరు కేక్ కేఫ్‌ను ప్రారంభించారు. అయితే ప్రారంభ సమయంలో పెద్దగా డీజే సౌండ్స్ పెట్టడంతో ధ్వని కాలుష్యం ఏర్పడిందని, పేల్చిన పటాకుల వల్ల వాయు కాలుష్యం కూడా జరిగిందని స్థానికులు తెలుపుతున్నారు. ప్రస్తుతం డీజేలకు అనుమతులు లేవని, భారీ స్పీకర్లతో ఎలా ఏర్పాటు చేశారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇరుకుగా ఉన్న రోడ్లతో ఇబ్బందులు పడుతుంటే లైటింగ్‌లు ఏర్పాటు చేసి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగేలా చేశారని తెలుపుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

కాళోజీకి పీవీ స్మారక పురస్కారం

● నేడు డాక్టర్ నలిమేళా భాస్కర్‌కు ప్రదానం ● హాజరుకానున్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ


సమావేశంలో మాట్లాడుతున్న పద్మశ్రీ డాక్టర్ హనుమాన్ చౌదరి

బర్కత్‌పుర, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): ప్రజాకవి, మాజీ ప్రధాని పీవీ నరసింహారావు స్మారక పురస్కారం 2024ను ప్రముఖ ప్రజాకవి, పద్మవిభూషణ్ దివంగత కాళోజీ నారాయణరావుకు ప్రదానం చేస్తున్నట్లు పీవీ నరసింహారావు మెమోరియల్ ఫౌండేషన్ వెల్లడించింది. గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఫౌండేషన్ సలహాదారులు పద్మశ్రీ డాక్టర్ హనుమాన్ చౌదరి, ఆర్టీఐ మాజీ కమిషనర్ పి.విజయబాబు, విశ్రాంత ఐఏఎస్ ఎం.బాలలత, ప్రధాన కార్యదర్శి మాదంశెట్టి అనిల్‌కుమార్ మాట్లాడారు. పీవీ నరసింహారావు స్మారక పురస్కారం 2024 ప్రజాకవి కాళోజీ నారాయణరావు అనుచరుడు, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ నలిమేళా భాస్కర్‌కు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. గతంలో పీవీ నరసింహారావు స్మారక పురస్కారం పద్మవిభూషణ్ రతన్‌నావల్ టాటా, దలైలామాకు అందజేయడం జరిగిందన్నారు. ఈనెల 28న రవీంద్రభారతిలో జరిగే అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమానికి గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ముఖ్యఅతిథిగా హాజరవుతారని, స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, ఎంపీ ఆర్.కృష్ణయ్య, ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి, ఎమ్మెల్సీలు జీవన్‌రెడ్డి, సురభి వాణిదేవి, అమెర్ అలీఖాన్, మాజీ ఎంపీ కె.వి.రామచంద్రరావు, సాంస్కృతిక సారథి చైర్మన్ వెన్నెల గద్దర్ తదితరులు హాజరవుతారని తెలిపారు. సమావేశంలో న్యాయవాది శ్రీకర్‌శర్మ, సూర్యనాయక్ తదితరులు పాల్గొన్నారు.


అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలు

సమస్యల్లో అంగన్‌వాడీ కేంద్రాలు

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ కేంద్రాలు తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సమస్యలతో ఇబ్బందులకు గురవుతున్నాయి. అలాగే అద్దె భవనాల్లో నడుస్తున్న మరికొన్ని కేంద్రాలు సమయానికి అద్దె చెల్లించకపోవడంతో ఇంటి యజమానులు వేధిస్తున్నారని అంగన్‌వాడీ టీచర్లు ఆరోపిస్తున్నారు. కుత్బుల్లాపూర్‌లో ప్రాజెక్టు పరిధిలో 311 కేంద్రాలు ఉండగా, అందులో 47,028 మంది పిల్లలు, గర్భిణీలు, బాలింతలు ఉన్నారు. వీటిలో 277 కేంద్రాలు అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. ఈ అద్దె భవనాల్లో నడుస్తున్న కేంద్రాలకు తొమ్మిది నెలల నుంచి అద్దె బకాయిలు రాకపోవడంతో ఇంటి యజమానులు ఆయా, టీచర్లను అద్దె గురించి ఒత్తిడి గురిచేస్తున్నారు. సంబంధిత అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, బకాయిలు మంజూరు చేయించాలని అంగన్ వాడీ టీచర్లు కోరుతున్నారు.

ఏడుగురు పేకాటరాయుళ్లు అరెస్టు

హైదర్‌నగర్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో పేకాట ఆడుతున్న ఏడుగురిని పోలీసులు అరెస్టు చేశారు. హైదర్‌నగర్ డివిజన్ శ్రీనివాసకాలనీలో బీఎంఆర్ హైట్స్ ప్లాట్ నంబర్ 302లో పేకాట ఆడుతున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు బాలానగర్ ఎస్ఓటీ పోలీసులు దాడి చేశారు. పేకాట ఆడుతున్న రాము, వంశీ, రాజేష్, మనోహర్, వెంకట్ శివరామరాజు, శ్రీహరిరాజు, సీతారామరాజును అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.42, 420 స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణ నిమిత్తం వారిని కేపీహెచ్‌బీ పోసులకు అప్పగించారు. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.


పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న సీపీఐ శేరిలింగంపల్లి కార్యదర్శి రామకృష్ణ

సీపీఐ శతాబ్ది ఉత్సవాలు

గచ్చిబౌలి, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల వేడుకలు శేరిలింగంపల్లి మండల సీపీఐ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శేరిలింగంపల్లి కార్యదర్శి రామకృష్ణ హాజరై పార్టీ జెండాను ఎగురవేసి కేక్‌కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం రామకృష్ణ మాట్లాడుతూ భారతదేశ సరిహద్దుల్లో చైనా, నేపాల్ శ్రీలంక దేశాలో కమ్యూనిస్టు పార్టీ ప్రభుత్వాలు ఉన్నాయని ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల్లో కమ్యూనిస్టు ప్రభుత్వాలు కొనసాగుతున్నాయని తెలిపారు. భారత్‌లో ఆర్థిక అసమానతలు విపీరతంగా పెరిగిపోతున్నాయని పేదవాడు మరింత పేదవాడిగా, ధనవంతుడు మరింత ధనవంతుగా మారుతున్నారని ఈ పరిస్థితి మారాలన్నారు. భవిష్యత్‌లో ప్రజా సమస్యలపై పోరాటాలు ఉధృతం చేస్తామన్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నేరవేర్చే వరకు తమ పార్టీ ఆధ్వర్యంలో నిరంతర పోరాటాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో వెంకటస్వామి, చందుయాదవ్, సుధాకర్, శ్రీనివాస్, కొండలయ్య, శివకుమార్, లక్ష్మి, ధర్మతేజ, దేవేందర్‌యాదవ్, అశోక్, దాసు తదితరులు పాల్గొన్నారు.


ఆర్యవైశ్య సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

ఆర్యవైశ్య సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

హైదర్‌నగర్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): మాదాపూర్ ఆర్యవైశ్య సంఘం నూతన సంవత్సర క్యాంలెండర్‌ను సీనియర్ నాయకుడు ఎర్రగుడ్ల శ్రీనివాస్‌యాదవ్‌తో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మాదాపూర్ అధ్యక్షుడు కె.బాలరాజు, ప్రధాన కార్యదర్శి కొండూరు మురళి, కోశాధికారి దొడ్ల సుధాకర్, వ్యవస్థాపకులు, ట్రస్ట్ సభ్యులు అశోక్‌కుమార్, రాజు, భాస్కర్, శర్వాలింగం, సిద్దిలింగం, రాజేందర్, శివ రామకృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


వంగవీటి మోహనరంగా విగ్రహం వద్ద పండ్లు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్, తదితరులు

వంగవీటి మోహనరంగాకు నివాళి

హైదర్‌నగర్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): వంగవీటి మోహనరంగా వర్ధంతిని ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో ఎల్లమ్మబండలో నిర్వహించారు. కార్యక్రమానికి కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్, జనసేననాయకుడు ప్రేమ్‌కుమార్ ముఖ్యఅతిథులుగా హాజరై ఆయన విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో భాగంగాపేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంగా కేవలం ఒక సామాజిక వర్గానికి చెందిన నేత మాత్రమే కాదని, బడుగు బలహీన వర్గాల వెన్నంటిఉండి వారికి అండగా నిలిచారని కొనియాడారు. పేదల సమస్యలపై నిత్యం పోరాడిన గొప్పనాయకుడన్నారు. కార్యక్రమంలో శివరాజ్‌గౌడ్, సీహెచ్ భాస్కర్, కె.శంకర్, పోశెట్టిగౌడ్, సత్యనారాయణ, మధు, దొరబాబు, రాంబాబు, చక్రవర్తి, ప్రసాద్, కృష్ణ, కాపుసంఘం సభ్యులు, రంగా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఏడుగురి పేకాటరాయుళ్లు అరెస్టు

- రూ.42 వేలు స్వాధీనం

హైదర్‌నగర్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో పేకాట ఆడుతున్న ఏడుగురిని పోలీసులు అరెస్టు చేశారు. హైదర్‌నగర్ డివిజన్ శ్రీనివాసకాలనీలో బీఎంఆర్ హైట్స్ ప్లాట్ నంబర్ 302లో పేకాట ఆడుతున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు బాలానగర్ ఎస్‌ఓటీ పోలీసులు దాడి చేశారు. పేకాట ఆడుతున్న రాము, వంశీ, రాజేష్, మనోహర్, వెంకట్ శివరామరాజు, శ్రీహరిరాజు, సీతారామరాజును అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.42, 420 స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణ నిమిత్తం వారిని కేపీహెచ్‌బీ పోసులకు అప్పగించారు. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మహిళ మెడలో చైన్ స్నాచింగ్

హైదర్‌నగర్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): నడుచుకుంటూ వెళ్తున్న మహిళ వెనక నుంచి వచ్చిన ఓ దుండగుడు ఆమె మెడలోంచి గొలుసు తెంచుకుని పారిపోయిన ఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. కేపీహెచ్‌బీ కాలనీ-6వ ఫేజ్‌లో సాయితేజ టవర్స్‌లో నివాసం ఉండే మేక మణి(56) బుధవారం రాత్రి తమ ఇంటికి సమీపంలో అరటికాయలు కొనేందుకు మరో మహిళతో కలిసి వెళ్లి ఇంటికి తిరిగి వస్తుంది. ఈ క్రమంలో వెనుక నుంచి నడుచుకుంటూ వచ్చిన యువకుడు మణి మెడలోంచి నాలుగు తులాల బంగారు గోలుసు లాక్కుని పరారయ్యాడు. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు అపార్ట్‌మెంట్ సీసీ టీవీలో రికార్డు అయ్యాయి. బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మహిళలు రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్నప్పుడు కొంగు లేక చేతి రుమాలు వంటివి మెడపై కప్పుకుని వెళ్లాలని, రోడ్డుపై నడుచుకుంటు వెళ్లేటప్పుడు మరింత జాగ్రత్తగా ఉండాలని ఏసీపీ శ్రీనివాసరావు సూచించారు.

అధ్వానంగా శాంతినగర్ ట్రీ పార్కు


శాంతినగర్ ట్రీ పార్కు ముఖద్వారం

- ఒకప్పుడు పచ్చదనంతో కళకళ.. ● నేడు నిర్వహణ లేక కళావిహీనం

చందానగర్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): ఆహ్లాదకరమైన వాతావరణం ప్రజలకు అందించి ఆరోగ్యంగా ఉండే సమాజం కోసం పార్కులు, చెరువులను సుందరీకరించేందుకు చర్యలు చేపట్టింది జీహెచ్ఎంసీ. అందులో భాగంగానే చందానగర్ సర్కిల్ శాంతినగర్‌లో ట్రీ పార్కును గతంలో ఏర్పాటు చేశారు. కొద్ది రోజుల వరకు ఆ పార్కు సుందరీకరణకు మొక్కలు, చెట్లతో పచ్చతోరణంగా మారింది. అధికారుల నిర్లక్ష్యం కారణంగా పార్కులో నిర్వహణ లేక పచ్చదనం కనుమరుగై నేడు పిచ్చి మొక్కలు, ముళ్లపొదలతో అధ్వానంగా మారింది. చందానగర్ సర్కిల్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఈ పార్కు ఉంది. అయినా అధికారులు ఇటువైపు తొంగి చూడటం లేదు. పచ్చదనం కరువడంతో పార్కుకు వచ్చే వారు పూర్తిగా మానివేశారు. ఈ పార్కు ఉదయం, సాయంత్రం అప్పట్లో సందడిగా ఉండేది. ప్రస్తుతం ఇది రాత్రి సమయంలో మందుబాబులకు అడ్డాగా మారింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి పార్కులో పచ్చదనం పెంచేందుకు కృషిచేయాలని కోరుతున్నారు.



చెత్తచెదారంతో అధ్వానంగా పార్కు

పార్కును మళ్లీ అభివృద్ధి చేయాలి



పార్కును ఏర్పాటు చేసినప్పుడు స్థానికులు ఎంతో సంబరపడ్డారు. జనాలతో రద్దీగా ఉండే ఈ పార్కు ఉదయం, సాయంత్రం వేళ్లలో పిల్లాపాపలతో సేదతీరేందుకు ఎంతో అనువుగా ఉండేది. కొద్దికాలం తరువాత అధికారులు పట్టించుకోక పోవడంతో పచ్చదనం కనుమరుగై కళాహీనంగా మారింది. ఇప్పటికైనా అధికారులు పార్కును అభివృద్ధి చేయాలి.

\- కృష్ణ, శాంతినగర్

పిచ్చి మొక్కలను తొలగించాలి



పార్కును నిర్వహణ సక్రమంగా నిర్వహిస్తే స్థానికులకు పార్కు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. పార్కులోని పిచ్చి మొక్కలు తొలగించి మొక్కలు నాటి పచ్చదనం పెంచాలి. ప్రస్తుతం పార్కుకు ఎవరు రావడం లేదు.

\- రాజు, శాంతినగర్

ప్రజాకవి కాళోజీకి పీవీ స్మారక పురస్కారం

- డాక్టర్ నలిమేళా భాస్కర్‌కు ప్రదానం రేపు
- హాజరు కానున్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

బర్కత్‌పుర, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): ప్రజాకవి, మాజీ ప్రధాని పీవీ నరసింహారావు స్మారక పురస్కారం 2024ను ప్రముఖ ప్రజాకవి, పద్మవిభూషణ్ దివంగత కాళోజీ నారాయణరావుకు ప్రదానం చేస్తున్నట్లు పీవీ నరసింహారావు మెమోరియల్ ఫౌండేషన్ వెల్లడించింది. గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఫౌండేషన్ సలహాదారులు పద్మశ్రీ డాక్టర్ హనుమాన్ చౌదరి, ఆర్టీఐ మాజీ కమిషనర్ పి.విజయబాబు, విశ్రాంత ఐఏఎస్ ఎం.బాలలత, ప్రధాన కార్యదర్శి మాధంశెట్టి అనిల్‌కుమార్ మాట్లాడారు. పీవీ నరసింహారావు స్మారక పురస్కారం 2024 ప్రజాకవి కాళోజీ నారాయణరావు అనుచరుడు, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ నలిమేళా భాస్కర్‌కు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. గతంలో పీవీ నరసింహారావు స్మారక పురస్కారం పద్మవిభూషణ్ రతన్‌నావల్ టాటా, దలైలామాకు అందజేయడం జరిగిందన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న పద్మశ్రీ డాక్టర్ హనుమాన్ చౌదరి

ఈనెల 28న రవీంద్రభారతిలో జరిగే అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమానికి గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ముఖ్యఅతిథిగా హాజరవుతారని, స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, ఎంపీ ఆర్.కృష్ణయ్య, ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి, ఎమ్మెల్సీలు జీవన్ రెడ్డి, సురభి వాణిదేవి, అమెర్ అలీఖాన్, మాజీ ఎంపీ కె.వి.రామచంద్రరావు, సాంస్కృతిక సారథి చైర్మన్ వెన్నెల గద్దర్ తదితరులు హాజరవుతారని తెలిపారు. సమావేశంలో న్యాయవాది శ్రీకర్‌శర్మ, సూర్యనాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ అమలు చేయించడమే ఏకైక లక్ష్యం

- ఫిబ్రవరి 3న 'వెయ్యి గొంతులు-లక్ష డప్పులు'కు తరలిరావాలి
- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ

అల్వాల్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణ సాధన కోసం 30 ఏళ్లుగా రాజీలేని పోరాటం చేశామని, మాదిగల పోరాటంలో న్యాయబద్ధతను గ్రహించి సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ చేసుకునే అధికారం రాష్ట్రాలకు ఉందని చారిత్రాత్మకమైన తీర్పు ఇచ్చిందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ అన్నారు. గురువారం అల్వాల్ లోతుకుంటలో ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అనుబంధ సంఘాల కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంద కృష్ణమాదిగ మాట్లాడుతూ సుదీర్ఘ పోరాటం వల్ల దక్కిన విజయ ఫలాలను అందుకునే సమయంలో ఎస్సీ వర్గీకరణను అడ్డుకోవడానికి మాల సామాజికవర్గంలోని కొంతమంది స్వార్థపరులు కుట్రలకు తెరలేపారని ఆరోపించారు. ఆ కుట్రలను తిప్పికొట్టాల్సిన బాధ్యత మాదిగ ప్రజల మీద ఉందన్నారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకుల కుట్రలను ఎదుర్కోవడానికి ఫిబ్రవరి 3 వ తేదిన మాదిగ కళానేతలతో వెయ్యి గొంతులు-లక్ష డప్పుల కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. కొన్నేళ్లుగా సమాజ వికాసం కోసం మోగిన డప్పులు ఈసారి జాతి విముక్తి కోసం మోగబోతున్నాయన్నారు. ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకించడమంటే అంబేద్కరును వ్యతిరేకించడమే అవుతుందన్నారు. వెయ్యి గొంతులు- లక్ష డప్పులు కార్యక్రమంతో వర్గీకరణ వ్యతిరేకుల కుట్రలను తిప్పికొడుతామన్నారు. డప్పులను సంకకు వేసుకొని లక్షలాదిగా మాదిగ బిడ్డలు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.


సమావేశంలో మాట్లాడుతున్న మంద కృష్ణమాదిగ

ఈ కార్యక్రమంలో కళాకారుడు ఏపూరి సోమన్న, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్‌నరేష్ మాదిగ, మచ్చ దేవేందర్, రాంబాబు, వెంకటస్వామి మాదిగ, ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు చిప్పలపల్లి సోమశేఖర్ మాదిగ, జాతీయ ప్రధానకార్యదర్శి కోళ్ల శివ మాదిగ, బిక్షపతి మాదిగ, మహిళా రాష్ట్రనాయకురాలు లతమాదిగ, భైరవపోగు శివకుమార్‌మాదిగ, స్వామి మాదిగ, చిరంజీవి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

నగరానికి టిబెటియన్ల ర్యాలీ

సికింద్రాబాద్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): చైనా నుంచి టిబెటియన్లకు స్వాతంత్ర్యం కావాలని కోరుతూ టిబెట్‌కు చెందిన టిబెటియన్ యూత్ కాంగ్రెస్ ప్రతినిధులు చేపట్టిన ర్యాలీ గురువారం 36వ రోజు హైదరాబాద్‌కు చేరింది. ఈ ర్యాలీని సికింద్రాబాద్ ఎంజీరోడ్డులోని గాంధీ విగ్రహంవద్ద ప్రముఖ మెజీషియన్ సామల వేణు, ప్రొఫెసర్ ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశం నుంచి టిబెట్‌కు కొన్ని దశాబ్దాల నుంచి మద్దతు లభిస్తుందని, ఇందుకు కృతజ్ఞతగా బైక్ ర్యాలీ ప్రారంభించామని తెలిపారు. నవంబరు 22న అరుణాచల్‌ప్రదేశ్ నుంచి ప్రారంభమైన ర్యాలీ 11 మంది సభ్యులతో 20 వేల కిలోమీటర్లు తిరిగి ఢిల్లీలో ముగుస్తుందని తెలిపారు.


బైక్ ర్యాలీలో పాల్గొన్న వారిని సత్కరిస్తున్న దృశ్యం

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మియాపూర్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): భవానిపురం 11 కేవీ విద్యుత్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు భవానిపురం, రెడ్డికాలనీ, వీకర్‌సెక్షన్‌కాలనీ, శంకర్‌నగర్‌లో విద్యుత్ ఉండదని అధికారులు తెలిపారు. ఫ్రెండ్స్‌కాలనీ ఫీడర్ పరిధిలో ఉదయం 11 నుంచి 2 గంటల వరకు అర్జున్‌రెడ్డికాలనీ, శిల్పాఎన్‌క్లేవ్, ఫ్రెండ్స్‌కాలనీ, గౌతమినగర్‌లో విద్యుత్ ఉండదని తెలిపారు.

రాయదుర్గం, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): బ్రహ్మకుమారీస్, జీపీఆర్ఏ విద్యుత్ ఫీడర్ల పరిధిలో మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 10.30 నుంచి 11 గంటల వరకు జీపీఆర్ఏ, గచ్చిబౌలిలో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. ప్రశాంత్‌హిల్స్ విద్యుత్ ఫీడర్ పరిధిలో 11 నుంచి 11.30 గంటల వరకు ప్రశాంత్‌హిల్స్, 10 నుంచి 1.00 గంట వరకు జర్నలిస్టుకాలనీ, 2 నుంచి 5 గంటల వరకు గౌలిదొడ్డిలో విద్యుత్ ఉండదని పేర్కొన్నారు.

రేపు విజయానికి స్ఫూర్తి సెమినార్

చందానగర్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): చందానగర్ గంగారం సుమన్‌మహిళా దక్షిత సమితి విద్యా సంస్థల ప్రాంగణంలో ఈ నెల 28న ఉదయం 11 గంటలకు విజయానికి స్ఫూర్తి అనే అంశంపై సెమినార్ నిర్వహిస్తున్నామని మహిళా దక్షిత సమితి అధ్యక్షురాలు డాక్టర్ సరోజ్‌బజాజ్ తెలిపారు. ముఖ్య అతిథులుగా డికార్డు కంపెనీ ఎండీ డాక్టర్ జీవాని, పూనం యార్లగడ్డ హాజరు కానున్నట్లు తెలిపారు.

ముసురుతో ఇబ్బందులు

చందానగర్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): వాతావరణంలో వచ్చిన మార్పులతో శరిలింగంపల్లి నియోజవర్గంలో ముసురుతో చలిగాలులతో వాతావరణం మారింది. చిరు జల్లులతో కార్యాలయాలకు వెళ్లే వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

వృద్ధుడికి అరుదైన చికిత్స


- రక్తనాలాల్లో మూడు బ్లాక్స్ తొలగింపు

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): మూడు రక్తనాలాలు బ్లాక్స్ కావడంతో గుండె సమస్యతో వచ్చిన ఓ వృద్ధుడికి వైద్యులు యాంజియోప్లాస్టీ, కృత్రిమ మేధస్సు (ఎఐ)ని వైద్య ప్రక్రియను నిర్వహించి ప్రాణాపాయస్థితి నుంచి తప్పించారు. 65 ఏళ్ల వృద్ధుడు ఛాతి నొప్పితో కొండాపూర్‌లోని హోలిస్టిక్ ఆస్పత్రికి రాగా ఆయనకు కృత్రిమ మేధస్సుతో అనుసంధానం చేసిన ఇంట్రావాస్కులర్ అల్ట్రాసౌండ్ వైద్య చికిత్సను నిర్వహించారు. ఈ ప్రక్రియ వల్ల నేరుగా రోగి బ్లాక్ అయిన రక్తనాళంలోకి క్యాథటర్‌ను పంపించి ఏ మేరకు అవరోధాలు ఏర్పడాయి. ఎంత పరిమాణంలో ఉన్నాయి, ఏ సైజ్‌లో స్టంట్లు వేయాల్సి ఉంటుందనే అంశాలనును ఏఐఈ ద్వారా గుర్తించడానికి వీలు ఉంటుందని ఆస్పత్రి కార్డియాలజిస్టులు డాక్టర్ శ్రవణ్, డాక్టర్ వికాస్ రెడ్డి వివరించారు. ఈ రోగికి వెంటనే గుర్తించి మూడు బ్లాక్స్‌లో ఒకే సారి స్టంట్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఏవియూఎస్‌గా వ్యవహరిస్తామని వివరించారు. కృత్రిమ మేధస్సు (ఎఐ)ను వినియోగించి కరోనరీ ధమనుల హై-డెఫినిషన్ ఇమేజింగ్‌ను తెలుసుకోవడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. దీని వల్ల రోగనిర్ధారణ సామర్థ్యాలతో, ఈ సాంకేతికత కార్డియాలజిస్టులకు మరింత మెరుగైన నిర్ణయాలు తీసుకోవడానికి అవకాశం కల్పిస్తుంది, దీనివల్ల చికిత్సకు అనుకూలమైన విధానాన్ని అందించడం సాధ్యమవుతుందన్నారు.

కూకట్‌పల్లిలో బాలుడి అదృశ్యం

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): సైకిల్ తొక్కుకుంటానని ఇంట్లో చెప్పి బయటకు వెళ్లిన బాలుడు అదృశ్యమైన సంఘటన కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. కూకట్‌పల్లి మసీదు వెనకాల లింగారావు నిలయంలో ఉండే డి.సుశాంక్ అలియాస్ అభి (13) దివ్యాం గుడు. గురువారం మధ్యాహ్నం ఒంటి గంటకు ఇంటి నుంచి బయటకు వచ్చిన బాలుడు రాత్రి వరకు తిరిగి రాలేదు. ఎంత వెతికినా ఆచూకీ తెలియకపోవడంతో తండ్రి వెంకటరమణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అడ్మిన్ ఎస్సై రామకృష్ణ తెలిపారు.


మబ్బులు, చిరు జల్లులతో గురువారం నగర వాతావరణం మారిపోయింది. దుర్గం చెరువు పరిసరాలు ఇలా కనువిందు చేశాయి.



టాయిలెట్స్‌లో 'స్వచ్ఛ'తేదీ?

- నిర్వహణ లేక శిథిలావస్థకు మోడ్రన్ మూత్రశాలలు ● గాలికి వదిలేసిన అధికారులు

గచ్చిబౌలి, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వ పాలనలో గ్రేటర్ హైదరాబాద్ వెస్ట్‌జోన్ పరిధిలో అన్ని సర్కిళ్లలో స్వచ్ఛ మరుగుదొడ్లు నిర్మించారు. ఆరుబయట మలమూత్ర విసర్జన చేయరాదనే ఉద్దేశంతో ప్రజల సౌకర్యార్థం వెస్ట్‌జోన్ పరిధిలోని శేరిలింగంపల్లి, జంటసర్కిళ్ల పరిధిలో సుమారు 150 మరుగుదొడ్లు నిర్మించారు. కోట్లు ఖర్చుచేసి నిర్మించిన మరుగుదొడ్ల నిర్వహణను అధికారులు గాలికి వదిలేశారు. నిర్మించిన తర్వాత కొంతకాలం వాటి నిర్వహణ బాధ్యతను సర్కిల్‌కు ఒకరికి చొప్పున కాంట్రాక్టర్లకు అప్పగించారు. సదరు కాంట్రాక్టర్ ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా, మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా చూసుకునేవారు. ఇదంతా గతం.. కానీ ప్రస్తుతం నిర్వహణ పూర్తిగా లోపించింది. నీటి సరఫరా లేక మరుగుదొడ్లు కంపు కొడుతున్నాయి. దీంతో ప్రజలు వీటిని వినియోగించడం లేదు. గతంలో మాదిరిగానే ఆరుబయటే మలమూత్ర విసర్జన చేస్తున్నారు. జీహెచ్ఎంసీ ఏ లక్ష్యం కోసం ఏర్పాటు చేసిందో ఆ లక్ష్యం నేరవేరడం లేదనే చెప్పవచ్చు. శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని లింగంపల్లి కొండాపూర్, పాపిరెడ్డికాలనీ, నల్లగండ్ల, పాత ముంబయ్ రహదారిపై బస్సు డిపో వద్ద, గచ్చిబౌలి, నానక్‌రాంగూడ, గోపన్‌పల్లి, ఖాజాగూడ ప్రధాన కూడళ్లలో అధికారులు మరుగుదొడ్లు ఏర్పాటు చేశారు. నీటి సౌకర్యం, నిర్వహణ లేక స్వచ్ఛ మోడ్రన్ మూత్రశాలలు.. నిర్వహణ లేమితో శిథిలావస్థకు చేరుకున్నాయి. చందానర్ సర్కిల్ పరిధిలోని గంగారం, మియాపూర్, హఫీజ్‌పేట, మదీనగూడ, మంజీర రోడ్డు, గోకుల్‌ప్లాట్స్ మాదాపూర్, కొండాపూర్, గుట్టలబేగంపేట తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేశారు.

కాంట్రాక్టర్ వ్యవధి పూర్తికావడంతో కొత్త కాంట్రాక్టర్‌ను ఏర్పాటు చేయకపోవడంతోనే ఈ పరిస్థితి నెలకొంది. నీటి సౌకర్యం లేకపోవడంతో వీటిని వినియోగించలేని పరిస్థితి ఏర్పడింది. ప్రధాన కూడళ్ల వద్ద ఏర్పాటు చేయడంతో వీటి నుంచి వచ్చే దుర్వాసనతో వాహన దారులు, ప్రజలు రోడ్లపై నిలబడలేని పరిస్థితి ఏర్పడింది.



నిధులు పక్కదారి

ప్రతియేట స్వచ్ఛ మూత్రశాలల నిర్వహణకు లక్షలాది రూపాయలు వెచ్చించి కాంట్రాక్టర్‌ను కేటాయించారు. గతంలో ఆ నిధులు కూడా పక్కదారి పట్టినట్లు ఆరోపణలు వచ్చాయి. దీంతో నిర్వహణ భారంగా మారి వదిలేశారని తెలుస్తోంది. ఇప్పటికైనా జీహెచ్ఎంసీ అధికారులు ప్రజల ఇబ్బందులు గుర్తించి నిర్వహణ సక్రమంగా చేయాలని పలువురు కోరుతున్నారు.


నిరుపయోగంగా మారిన స్వచ్ఛ టాయిలెట్స్

స్వచ్ఛంద సంస్థలకు అప్పగించే యోచన

స్వచ్ఛ మూత్రశాలల నిర్వహణ సంస్థకు భారమే. పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్లు సక్రమంగా పనిచేయకపోవడంతో సమస్యలు వస్తున్నాయి. అధికారులు, కాంట్రాక్టర్ మధ్య సమన్వయ లోపంతో ఈ పరిస్థితి వచ్చింది. దీనిపై జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటారు. పే అండ్ యూజ్ పద్ధతిలో వీటి నిర్వహణ స్వచ్ఛంద సంస్థలకు అప్పగించేందుకు యోచిస్తున్నారు.

\-శ్రీకాంత్‌రెడ్డి. ఎంఎంహెచ్‌వో